


# నవభూమి వరంగల్

అనుబంధం

18 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే

# కఠిన చర్యలు

- ఇసుక అక్రమ రవాణాపై నిరంతర పర్యవేక్షణ
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే (ఐపిఎస్)





**కాటారం,ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపిఎస్ అన్నారు.సోమవారం రోజు మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ ఇసుక క్వారీ తో పాటు కాటారం మండలం మద్దులపల్లి చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించారు. క్వారీలో ఎటువంటి అక్రమాలకు పాల్పడిన,జీరో బిల్లులు,డబుల్ ట్రిప్, అదనపు లోడ్,నకిలీ బిల్లులు,తప్పుడు వాహనం లో రవాణా,తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం,అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోందని, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పి తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ చట్టం,మైన్స్ అండ్ మినరల్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని, తెలిపారు.అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు.



**కాటారం మండల కేంద్రంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

### ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

# జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ పాలన పట్ల విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్
- కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్
- కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు



**మహబూబాబాద్ నవభూమి:-** తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానుకోట మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ హాజరయ్యారు.పార్టీ శ్రేణులతో కలిసి కేక్ ను కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు...రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించారని తెలిపారు. తెలంగాణలో అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ చేతిలో రైతులు మోసపోతూనే ఉన్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే,అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని అన్నారు.ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేందని విమర్శించారు.తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు.నిండు నూరేళ్లు చల్లగా,ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రమోహన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్,నజీర్ అహ్మద్, కమటం శ్రీను,సట్ల వెంకన్న,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఎన్నమల ప్రభాకర్,వీరు నాయక్,ఘనపారపు రమేష్,అన్నెపాక వెంకన్న,బిర్రు వెంకన్న,భీమా,తారా సింగ్,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చల్లగా ఉండాలని పంచకోసు రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు

### బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి17** మన తెలంగాణ రాష్ట్ర జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుతూ సోమవారం చీటకోడూర్ పంచ చకోసు రామలింగేశ్వర స్వామి గుడిలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమాల్లో సోషల్ మీడియా కన్వీనర్ వంగపల్లి. కుమార్,మాజీ సర్పంచ్ ఎల్ల బోయిన. కొంరయ్య,. బాలరాజు,మారగోని. మధు,గిరబోయిన. సుధాకర్,బైరు. కృష్ణం రాజు, గండీ. విజయ్,శ్రీకాంత్, మాజీ గ్రామ ఉపాధ్యక్షులుకూకుట్ల. యాదగిరి, గోపగాని. వెంకటేష్,తదిదరులు పాల్గొన్నారు.

## కోమటిగూడెం గ్రామ కార్యదర్శిపై అదనపు కలెక్టర్ చర్యలు తీసుకోగలరు

### సిఐటీయు నాయకుల ఆధ్వర్యంలో జేసికి వినతి పత్రం అందజేత

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 17**జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కోమటిగూడెం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి సంతోష్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా అదనపుకలెక్టర్(స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,కోమటి గూడెంలో గ్రామ మల్టి పర్సన్ వర్కర్గా పనిచేస్తున్న గాధారి. భిక్షపతిని కార్యదర్శి. అకారణంగా తొలగించినట్లు తెలిపారు. ఇట్టి విషయంపై అదనపు కలెక్టర్ ప్రత్యేక. చొరవతో పరిష్కరించి కార్యదర్శిపై చర్యలు తీసుకొని నిరుపేద కుటుంబానికి చెందిన గ్రామ మల్టి పర్సన్ భిక్షపతిని తిరిగి విధుల్లోకి తీసుకో గలరని మనవితో విన్నవించు కుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, సీఐటీయూమండలకార్యదర్శిగుర్రం. లాజర్, మండలం అధ్యక్షుడు బోస్ రాజేంద్రప్రసాద్, మండల ప్రచార కార్యదర్శి కుమ్మం రాజు, నముండ్ల శ్యామ్ ప్రకాష్లు పాల్గొన్నారు



### కాటారం మండల కేంద్రంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

# కేసీఆర్ జన్మదిన వేడుకలు

- రైతుల పంట పొలాలను పర్యవేక్షించిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు
- మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,జక్కు రాకేష్, రామిల్ల కిరణ్
- నీళ్ళు,నిధులు,నియామకాల కోసం బిఆర్ఎస్ పార్టీని స్థాపించి
- ప్రత్యేకరాష్ట్రాన్ని సాధించినఘనత కేసీఆర్‌కే దక్కుతుంది





**కాటారం,ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:**మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ ఆదేశాల మేరకు కాటారం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటారం మండల కేంద్రము గారెపల్లి ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ చౌక్ వద్ద కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో కేసీఆర్ జన్మదినం సంధర్బంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తల ఆద్వర్యం లో సోమవారం రోజున కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపు కున్నారు. అనంతరం రైతుల యొక్క పంట పొలాల ను పర్యవేక్షించి కేసీఆర్ ప్రభుత్వంలో రైతుల కళ్ళ ల్లో ఆనందం ఉండేదని,ఇప్పుడు చూసినట్లయితే పంట పొలాల్లోనే కాదు రైతుల మోహంలో కూడా ఎలాంటి సంతోషం కనిపించడం లేదని,అదే విధంగా ఇప్పుడు పంట పొలాలు చూసినట్లయితే చుక్క నీరు లేక విలవిలలాడుతూ ఎండి పోతున్నాయని అన్నారు. ఈ సంధర్బంగా జక్కు రాకేష్,జోడు శ్రీనివాస,రామిల్ల కిరణ్ లు మాట్లాడుతూ నీళ్లు,నిధులు,నియామకాల కోసం టీఆర్ఎస్ పార్టీని స్థాపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసిఆర్ కే దక్కుతుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం లో ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. దశాబ్దాల కాలంగా బానిసత్వంలో ఉన్న తెలంగాణను బానిసత్వపు సంకెళ్ల నుండి విడిపించడానికి ప్రాణ త్యాగానికి సిద్ధమైన పోరాట యోధుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఆనాడు ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించి, తెలంగాణ సాధించి బంగారు తెలంగాణ దిశలో పరుగులు పెట్టించిన గొప్ప పరిపాలన ఆధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యాలతో దేశ ముఖ చిత్రంలో చిరునామా లేని తెలంగాణ రాష్ట్రం,సంక్షేమ పథకాలతో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ప్రాణంగా స్వార్థం లేకుండా రాష్ట్రాన్ని పరిపాలించి ప్రజలను కంటికి రెప్పల చూసిన మానవతావాది కెసిఆర్ అని అన్నారు. వ్యవసాయ రంగంలో,పారిశ్రామిక రంగం లో,విద్యా,వైద్య,సేవా రంగాల్లో తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుత మేధా శక్తితో బంగారు తెలంగాణ వైపు దూసుకెళ్ళిందని కితాబు పలికారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు ఉచిత విద్యుత్తు,రైతు బంధు, రైతు బీమా,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,దళిత బంధు,కంటి వెలుగు వంటి గొప్ప పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. దేశం మొత్తం మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ వైపు చూస్తుందని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా స్వార్థం లేకుండా రాష్ట్రంలో పరిపాలన చేసినా ఒకే ఒక నాయకుడు కేసీఆర్ అనిఅన్నారు. కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కెసిఆర్ నడుస్తున్న బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి,శ్రీ లక్ష్మీ చౌదరి,నాగమణి, కొండగొర్ల వెంకటస్వామి,పంతకాని సదువలి,తైనేని సతీష్ వంగల రాజేంద్రచారి,ఉప్పు సంతోష్,జక్కు శ్రావణ్,బొడ్డు సుధాకర్,రామిళ్ళ రాజు,కొండపర్తి రవి,అత్కూరి బాలరాజు,రాజేంద్రప్రసాద్,జాడి శ్రీశైలం,జాగిరి మహేష్,మానేం రాజబాపు,చకినాల రాజయ్య,అంబటి సాగర్, దుర్గం రాజేశ్,గంట సమ్మయ్య,రజినీకాంత్,సోదరీ దుర్గయ్య,పాగే సమ్మయ్య,అజ్మీరా దేవ నాయక్,దుంపల రవి, కూర స్వామి అడేపు నరేష్,చందు,ఇప్పలపల్లి దేవేందర్,గడ్డం చంద్రయ్య,బండం లక్ష్మారెడ్డి,చల్ల శేఖర్, నాగరాజు,జాడి శేఖర్, బొబ్బిలి వెంకన్న, చిట్యాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

- బంజారా జాతికి సంత్ సేవలాల్ చేసిన సేవలు మర్చిపోలేనివి
- బంజారా సేవా సంఘం అధ్యక్షుడు లావూడియా రమేష్ నాయక్



**కాటారం,ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కాటారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం రోజున శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బంజారా సేవా సంఘం అధ్యక్షులు లావూడియా రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సావాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అధ్యక్షులు లావుడియా రమేష్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతికి సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మర్చి పోలేనివని కొనియాడారు. బంజారా అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ప్రధాన కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ తన జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని అన్నాడు. అనంతరం భోగ్ బండారో కార్యక్రమం,గిరిజన సంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సేవా సంఘం సభ్యులు పోరిక రాజారాం నాయక్, హట్కర్ రాములు నాయక్,జరుపుల హరినాయక్, హోట్కార్ రమేష్ నాయక్,భూక్య రవి నాయక్, పాద్య రాజు నాయక్,కోర్ర రాము నాయక్,హోట్కర్ సక్కారం నాయక్,లావుడియా జగన్ నాయక్, భూక్య రవీందర్ నాయక్,హోట్కార్ దేవు నాయక్, అజ్మీరా జైపాల్ నాయక్,అజ్మీరా గోపి నాయక్,కొర్ర రాంచంద్ నాయక్,ఆలోత్ భోజ్య నాయక్, బానోతు భాస్కర్ నాయక్, జితేందర్ నాయక్, ముకులోత్ పరం సింగ్ నాయక్, జరుపుల కిషన్ నాయక్, హోట్కర్ విఠల్ నాయక్,ఆలోత్ ప్రతాప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో పలు కార్యక్రమాలు

## ఒంటేరు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 17** మన తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదినాన్ని పురస్కరించు కొని.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో సోమవారం పలు రక్తదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా చీటకోడూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వంటేరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వక్షతన రక్తధానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ వంగపల్లి.కుమార్.నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన మండల పంచాయతీ అధికారి వీరస్వామి

**కాటారం,ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని చింతకాని గ్రామ పంచాయతీలో జరుగు తున్న పలు అభివృద్ధి పనులను సోమవారం రోజున మండల పంచాయతీ అధికారి వీరస్వామి ఆకస్మిక తనిఖీ చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేసారు.గ్రామ పంచాయతీ రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి పారిశుధ్య కార్మికులకు సూచనలు చేశారు.అలాగే నర్సరీని సందర్శించి మొక్కల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భగీరథ వాటర్,త్రాగు నీరు సరిపడా వస్తున్నాయా, లేదా అని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పొలి మేరలో ఉన్నటువంటి శ్మశానవాటిక వద్దకు వెళ్లి అక్కడి సౌకర్యాల గురించి ఆరా తీశారు.అలాగే రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్లు,పొదలను సందర్శించి రహదారికి ఇరు వైపులా పెరిగిన చెట్లను,పొదలను తొలగించాలని పంచాయతీ కార్మికులకు తెలియజేశాడు.ఈ కార్య క్రమంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి తో పాటుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కెరీర్ గైడెన్స్, ప్రేరణ సదస్సు, పాలిటెక్నిక్, గురుకుల, లైబ్రరీ పుస్తకాల ఉచిత పంపిణి




**మహబూబాద్ నవభూమి :-** కల్వల జిల్లా పరిషత్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్.ఎఫ్.హెచ్.సి.) ఫౌండేషన్ సంస్థ వారి మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా కెరీర్ గైడెన్స్, ప్రేరణ సదస్సు నిర్వహించి, పదవ తరగతి పాలిటెక్నిక్, జూనియర్ కాలేజీ, గురుకులం ఎంట్రన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్స్, డిక్షనరీ, స్వామి వివేకానంద, పెన్స్, అబ్దుల్ కలాం, వివిధ పుస్తకాలు విద్యార్థులకు మరియు పాఠశాల లైబ్రరీ కి ఉచితంగా పంపిణి చేసారు అని జెడ్.పి.హెచ్.ఎస్. హెడ్ మాష్టర్ బండారు నరేందర్ మరియు ప్రాథమిక పాఠశాల హెడ్ మాష్టర్ వీర రెడ్డి గార్లు తెలియజేసారు.ఫౌండేషన్ సేవ సైనికులు సుమన్ (అమెజాన్ ఉద్యోగి, నిట్ వరంగల్ పూర్వ విద్యార్థి) మరియు చంద్రశేఖర్ (మాజీ టీచర్) ఉపాధ్యాయులు మరియు తల్లితండ్రులు ఎప్పుడు గౌరవించాలని, డ్రీం బిగ్ అని, నిరంతర విద్యాభ్యాసం అవసరం అని, ఐఐటి, నీట్, వివిధ పరీక్షల అవగాహనా చేసుకొని, పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రణాళిక చేసుకోవాలని అన్నారు.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మరియు వీర రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అలాగే ఫౌండేషన్ బుక్స్ అంతకు ముందు ఇచ్చారు. భవిష్యత్ కూడా సహకారం ఉంటుంది అని, విద్యార్థులు ఫౌండేషన్ సేవలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బండారు నరేందర్, వీర రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సదానందం, బాలశౌ రెడ్డి, నాగేందర్ లు ఫౌండేషన్ సభ్యులు సుమన్, చంద్రశేఖర్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు

**మహాముత్తారం ఫిబ్రవరి17 నవభూమి:** మహాముత్తారం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథనిలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మహాముత్తారం పట్టభద్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. మంథనిలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ...మెదక్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వి, నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త వుట్నీరి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగమల్ల దుర్గయ్య మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్డీఓ



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 17** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆర్డీఓ బానోతు వెంకన్న ఆలయ ఈఓ మోహన్ బాబు, తహసీల్దార్ శ్రీనివాస్ లతో కలిసి సోమవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న పనుల వివరాలను తెలుసుకొని, అన్నింటిని పరిశీలించి, తగు సూచనలు సలహాలు అందించారు. ఆలయంలో జరుగుతున్న పనులు నాణ్యతగా చేయాలని ఆదేశించారు.ఈ నెల 22 వరకు అన్ని పనులను పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగు నీరు, చలువ పందిళ్ళు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు.. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలన్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు కొత్తపెల్లి వెంకటయ్య, ఆర్ఐ రాకేష్ లతో పాటు ఆలయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పరామర్శలు



**కాటారం,ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం కడారి దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం రోజున వారి దశ దిన కార్యక్రమంలో మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్,కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఊర వెంకటేశ్వర రావు,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు శ్రావణ్ కుమార్,శ్రీలక్ష్మి చౌదరి,తొంబర్ల రమణ, వంగల రాజేంద్రచారి,జాడి శ్రీశైలం,కొండపర్తి రవి, దుర్గం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సిరెడ్డి

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 17** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ వివాహా వేడుక దేవరుప్పుల మండల కేంద్రంలో జరుగా,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి సోమవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జలగం కుమార్, మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, వెంకన్న యాదవ్, ఎక్స్ ఎంపీపీ యాక సోమయ్య,యాకూబ్,కాసాని ధర్మారెడ్డి సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్,గుండెబోయిన ఉప్పలయ్య,తదితర నాయకులు పాల్గొన్నారు.

